# హామీ

1. ఈ అప్లికేషన్‌లో పేర్కొన్న స్వల్పకాలిక వ్యక్తిగత రుణ (“సదుపాయం”) ఆర్థిక సదుపాయం కోసం నేను/మేము దరఖాస్తు చేసుకున్నాం. ఈ దరఖాస్తు ఫామ్‌లో పొందుపరిచిన/ఇచ్చిన వివరాలు, సమాచారం సరైనవని, సమగ్రమైనవని, అన్ని విధాలుగా అప్ టూ డేట్ అని, ఎటువంటి సమాచారాన్ని దాచిపెట్టలేదని నేను/మేము ప్రకటిస్తున్నాం. ఈ అప్లికేషన్ ఫామ్‌లో ఇచ్చిన సమాచారం ఆధారంగానే డీఎంఐ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్(**డీఎంఐ**) నాకు/మాకు రుణం మంజూరు ఆధారపడి ఉంటుందని, ఈ అప్లికేషన్ ప్రాసెస్ చేసే ఏ దశలోనైనా నేను/మేము ఇచ్చిన సమాచారం తప్పుడు లేదా అసమగ్రంగా ఉన్నట్లు, తప్పుడు పత్రాలు లేదా నకిలీ పత్రాలు సమర్పించినట్లు DMI దృష్టికి వచ్చినట్లు అయితే అట్టి వాటిని నేను/మేము తారుమారు చేసినవిగా డీఎంఐ భావించి అట్టి దరఖాస్తును తిరస్కరించే అధికారం, ఏదైనా మంజూరు చేసినట్లు అయితే రద్దు చేయడం/ఉపసంహరించుకోవడం లేదా తగ్గించడం లేదా మంజూరు చేసిన రుణాన్ని ప్రాసెసింగ్‌లో ఏ దశలోనైనా రుణాన్ని వెనక్కి తీసుకోవడం లేదా తగ్గించే అధికారం డీఎంఐ కలిగి ఉంటుంది. అట్టి వాటికి సంబంధించి ఏ కారణాన్ని, అట్టి తిరస్కరణ లేదా అట్టి తిరస్కరణను నాకు/మాకు తెలియజేయడంలో జాప్యానికి సంబంధించి (రద్దుకు ముందు నేను ఏదైనా వెండర్/సర్వీసు ప్రొవైడర్‌కు జరిపిన చెల్లింపులు సహ) డీఎంఐ దాని ఉద్యోగులు/ప్రతినిధులు/ఏజెంట్లు/సర్వీసు ప్రొవైడర్లను బాధ్యులుగా నేను/మేము చేయజాలం.
2. ఇతర సోర్సులు/ఏజెంట్ల ద్వారా డీఎంఐ వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తుందని నేను/మేము అర్థం చేసుకున్నాం, దానికి సంబంధించిన నాకు/మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. దరఖాస్తులో పొందుపరిచిన సమాచారానికి సంబంధించి డీఎంఐ అవసరమని భావించిన పక్షంలో నాకు/మాకు ఖాతాలు ఉన్న బ్యాంకుల్లో సహ విచారణ జరిపేందుకు నేను/మేము డీఎంఐకి అధికారమిస్తున్నాం.
3. వర్తించే చట్టాలు, డీఎంఐ విధానాలకు అనుగుణంమగా కేవైసీ ప్రయోజనాలు సహ ఈ సదుపాయాన్ని పొందేందుకు ఆధార్ కార్డు/వివరాలు ఉపయోగించేందుకు నేను / మేము స్వచ్ఛందంగా నా / మా సమ్మతిని తెలియజేస్తున్నాం. నా / మా ఆధార్ వివరాలు, పాన్ సంఖ్య / నా / మా పాన్ కార్డ్ కాపీ, ఇతర గుర్తింపు రుజువు, ఎప్పటికప్పుడు బ్యాంక్ ఖాతా వివరాలు, నా/మా రుణ వివరాలు, తిరిగి చెల్లింపు చరిత్రకు సంబంధించిన సమాచారాన్ని బ్యాంకులు/ఆర్థిక సంస్థలు/సిబిల్ వంటి వాటితో పాక్షికంగా /లేదా పూర్తిగా పంచుకునేందుకు, అవసరాన్ని బట్టి సిబిల్, ఎక్స్‌పీరియన్, హంటర్ నుంచి క్రమానుగతంగా నివేదికలు పొందడం/జనరేట్ చేసేందుకు, అట్టి సమాచారాన్ని ఉపయోగించడంపై డీఎంఐని బాధ్యత వహించాలని నేను కోరాను. నా/మా వ్యక్తిగత సమాచారాన్ని ప్రత్యక్షంగా లేదా ఏదైనా అధీకృత ఏజెన్సీల ద్వారా సేకరించడానికి, నిల్వ చేయడానికి, పంచుకునేందుకు, ప్రామాణీకరించడానికి, అట్టి సమాచారాన్ని దాని ఏజెంట్లు / కాంట్రాక్టర్లు / సర్వీసు ప్రొవైడర్లకు బహిర్గతం చేయడానికి నేను / మేము దీని ద్వారా స్పష్టమైన, మార్చడానికి వీల్లేని అధికారాన్ని DMI కి అందిస్తున్నాం. అలాగే KYC ప్రామాణీకరణ, ఈ సదుపాయ మంజూరుకు డీఎంఐ, దాని వ్యాపారం ద్వారా అంతర్గత మూల్యాంకనం కోసం కూడా అటువంటి సమాచారాన్ని ఉపయోగించేందుకు అనుమతిస్తున్నాం. మరిన్ని వివరాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి https://www.dmifinance.in/privacy-policy.html.
4. వర్తించే చట్టాలు మరియు DMI విధానాల కింద నిర్దిష్ట అవసరాల కోసం సెంట్రల్ రిజిస్ట్రీ ఆఫ్ సెక్యూరిటైజేషన్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఆఫ్ ఇండియా (CERSAI) నుంచి సెంట్రల్ నో యువర్ కస్టమర్ (CKYC)ను పొందేందుకు, పర్మనెంట్ అకౌంటు నంబర్ (PAN) లేదా ఆధార్ కార్డ్/వివరాలను ఉపయోగించడానికి నేను/మేము స్వచ్ఛందంగా నా/మా సమ్మతిని తెలియజేస్తున్నాను/ము. విధానం ప్రకారం ఎప్పటికప్పుడు నా ఆధార్ వివరాలు, PAN నంబర్/నా/మా PAN కార్డ్ కాపీ, ఇతర గుర్తింపు ధృవీకరణ మరియు బ్యాంక్ ఖాతా వివరాలను తీసుకునేందుకు నేను/మేము DMIకి మా సమ్మతిని తెలియజేస్తున్నాను/ము, మరియు ఈ సమాచారానికి సంబంధించి DMIని బాధ్యులుగా చేయబోను/ము. నా/మా వ్యక్తిగత సమాచారానికి సంబంధించి ఏ అంశాన్నైనా నేరుగా CERSAI నుండి సేకరించేందుకు, నిల్వ చేసేందుకు, షేర్ చేసేందుకు, పొందేందుకు, ధృవీకరించుకోవడానికి మరియు అటువంటి సమాచారాన్ని తన ఏజెంట్లు/కాంట్రాక్టర్లు/సర్వీస్ ప్రొవైడర్లకు వెల్లడించేందుకు, మరియు KYC ధృవీకరణకు, సదుపాయాన్ని మంజూరు చేసేందుకు మరియు తన వ్యాపారరీత్యా DMI అంతర్గత మదింపు అవసరాల కోసం వినియోగించుకునేందుకు DMIకి నేను/మేము బేషరతుగా అధికారాన్ని ఇస్తున్నాను/ము.
5. ఈ సదుపాయాన్ని పొందేందుకు ఈ దరఖాస్తు ఫారమ్‌లో నేను/మేము అందించిన మొబైల్ నంబర్(లు) నా/మా ఆధార్‌తో లింక్ చేయబడిందని నేను/మేము ఇందుమూలంగా ప్రకటిస్తున్నాము మరియు ధృవీకరిస్తున్నాము.
6. డీఎంఐ అందించే వివిధ రకాల లోన్ ఆఫర్ స్కీములు లేదా ప్రమోషనల్ స్కీములు లేదా ఇతర ఏమైనా ప్రమోషనల్ పథకాల గురించిన సమాచారాన్ని అప్లికేషన్ ఫామ్, ఈ హామీలో ఇచ్చిన నా మొబైల్ నెంబర్‌కు టెలిఫోన్ కాల్స్ లేదా ఎస్ఎంఎస్/వాట్సప్ ద్వారా నేను/మేము తెలుసుకోవాలనుకుంటున్నాం, దానికి సంబంధించి డీఎంఐ, దాని ఉద్యోగులు, ఏజెంట్లు, అసోసియేట్లకు అధికారమిస్తున్నాం. డీఎంఐ, దాని ఉద్యోగులు, ఏజెంట్లు మరియు/లేదా అసోసియేట్ల నుంచి వచ్చే అలాంటి సమాచారం/ఎస్.ఎం.ఎస్/వాట్సప్ మెసేజస్‌కు “నేషనల్ డోంట్ కాల్ రిజిస్ట్రీ” (ఎన్‌డీఎన్‌సీ రిజిస్ట్రీ) లో పొందుపరిచిన అనవసరమైన కాల్స్‌కు సంబంధించిన నిబంధనలు వర్తించవని నేను నిర్ధారిస్తున్నాను.
7. సోర్సింగ్ భాగస్వామి, డీఎంఐ రెండు కూడా వేర్వేరని నేను/మేము గుర్తిస్తున్నాం, సోర్సింగ్ భాగస్వామి ఏర్పాటు చేసే/అందించే రుణాన్ని డీఎంఐ మంజురూ చేయకపోయినా/అందజేయకపోయినా డీఎంఐకి వ్యతిరేకంగా నేను/మేము ఎలాంటి క్లెయిమ్ చేయజాలం. సోర్సింగ్ భాగస్వామి అందించే సేవలు, ఉత్పత్తులకు సంబంధించిన డీఎంఐ ఏ విధంగాను ప్రాతినిధ్యం, హామీ, ప్రకటన లేదా ఆమోదం తెలుపదని, అట్టిదానిని సంబంధించి ఎటువంటి బాధ్యత వహించదని నేను గుర్తించాను.

8. ఈ దరఖాస్తు ఫామ్‌లో లేదా డీఎంఐకి ఎప్పటికప్పుడు అవసరమయ్యే సమాచారాన్ని అందించాల్సిన అవసరం నాకు/మాకు లేదనే ఆప్షన్ ఉందని, అలాంటి ఆప్షన్ ఎంచుకున్న సందర్భంలో మంజూరు చేసిన మొత్తాన్ని రద్దు చేయడం లేదా జీసీ ప్రకారం మొత్తాన్ని ముందుగా చెల్లింపు జరపాలనే కోరే అధికారం డీఎంఐకి ఉందని నేను/మేము అర్థం చేసుకున్నాం,
9. ఈ అప్లికేషన్ ఫామ్ సేకరించిన వ్యక్తికి లేదా ఈ అప్లికేషన్ ఫామ్‌తో పాటు నేను/మేము ఎవరికి నగదు రూపంలో లేదా చెక్కు రూపంలో లేదా ఇతర ఏ రూపంలోనూ చెల్లింపులు జరపలేదని నేను/మేము ప్రకటిస్తున్నాం. ఈ అప్లికేషన్ ఫామ్ సేకరించిన వ్యక్తికి జరిపిన చెల్లింపులకు సంబంధించిన డీఎంఐ లేదా దాని ఉద్యోగులు/ప్రతినిధులు/ఏజెంట్లు/సర్వీసు ప్రొవైడర్లను నేను/మేము బాధ్యులుగా చేయజాలం.
10. నా కుటుంబ స్థూల ఆదాయం నెలకు రూ. 25000కు మించి ఉందని నేను ప్రకటిస్తున్నాను**.
11. నేను ఏ రాజకీయ సంస్థలోనూ ఎటువంటి హోదాలోనూ లేనని, పరోక్షంగా కూడా ఎటువంటి సంబంధాలు లేవని నేను ప్రకటిస్తున్నాను.
12. **<u>దరఖాస్తు ఫామ్‌లోని నిబంధనలు నాకు/మాకు అర్థమయ్యాయని నేను/మేము నిర్ధారిస్తున్నాం.</u>**

**కుటుంబం అంటే వ్యక్తిగత కుటుంబ యూనిట్, ఉదాహరణకు భర్త, భార్య, మరియు వివాహం కాని వారి సంతానం.